


Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 98
సంచిక : 221
పేజీలు : 4
బుధవారం, ఏప్రిల్ 22, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

# గోదాం నిర్మాణం అటకెక్కిందా?


## దళారుల దందానా,


## అధికారుల నిర్లక్ష్యమా.?


**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గుట్టకింద గుంపు గ్రామంలో గల గంగాదేవి గుట్ట నిర్మాణంలో ఉన్న గోదాం పనులు మధ్యలోనే నిలిచిపోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అభివృద్ధి దిశగా ముందడుగు వేయాల్సిన సమయంలో పనులు నిలిచిపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా, లేక ప్రజాప్రతినిధుల ముసుగులో ఉన్న దళారుల దందానా అన్న

మిగతా 4లో







## సమ్మెను ఉద్దేశించి గేటు మీటింగు

**టి మీడియా ఏప్రిల్ 21,ఖమ్మం** :డిపో నందు ఖమ్మం జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే సమ్మెను ఉద్దేశించి గేటు మీటింగు నిర్వహించడం జరిగినది ..ఈ యొక్క గేటు మీటింగ్లో ఖమ్మం రీజియన్ జెఏసి చైర్మన్ పిల్లి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో పెట్టినటువంటి అంశాలను అమలు పరచాలని 2017,2021 పే స్కేలును అమలు పరచాలని, ప్రభుత్వంలో ఆర్టీసీ నీ వీలినం చేయాలని, యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ కి అప్పజెప్పాలని, బెడ్ విన్నర్ స్కీం లను రెగ్యులర్ ప్రతిపాదికన నిర్వహించాలని, పెండింగు ఏరియస్ బకాయిలను వెంటనే ఇవ్వాలని ,,, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.... వివిధ 32 అంశాలపై జేఏసీ పెట్టిన డిమాండ్లను అమలు పరచాలని ఈరోజు గేటు మీటింగ్ లో సమ్మెకు సిద్ధం చేయుటకు కార్మికులను చైతన్యం చేయడం జరిగినది.. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం జేఏసీ నాయకులు పిల్లి రమేష్ గారు, చావ రమేష్, దానయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, భవాని, మల్లికాంబ, గోవిందమ్మ, సుజాత యాదగిరి, నాగేశ్వరరావు తదితర కార్మిక నాయకులు ,కార్మికులు పాల్గొనడం జరిగింది.... ప్రతి ఒక్కరూ కూడా సమ్మెకు సిద్ధమంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



## మొక్కజొన్న రైతుల రాస్తారోకో

**టి మీడియా ఏప్రిల్ 21,చింతకాని:** మొక్కజొన్నలు 26 క్వింటాళ్ళ పరిమితిని ఎత్తివేసి రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ ఖమ్మం – బోనకల్ ప్రధాన రహదారిపైనాగులవంచ లో. వైయస్సార్ విగ్రహం వద్ద చింతకాని మండల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు సరిపడా లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన పంటను తరలించాలని డిమాండ్ చేశారు. 9గంటల నుండి రైతులు రాస్తారోకో నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించి. రాజు వీరేందర్ తో పాటు సొసైటీ. సీఈఓ యాలమూడి శ్రీనివాసరావులు వచ్చి రైతు నాయకుల్ని శాతింపజేయడంతో రాస్తారోకో విరమించారు.




## ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన సోడెం వెంకట్

**టి మీడియా ఏప్రిల్ 21 అశ్వరావుపేట**:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను జాగృతి అశ్వరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సామాజిక ఉద్యమ కారుడు నవ యువ నాయకుడు న్యాయవాది సోడెం వెంకట్ ఆవిష్కరించారు.ఏప్రిల్ 25, 2026న ఉదయం 8 గంటలకు అద్వయ కన్వెన్షన్,ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.6, మేడ్చల్ , హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్నికి ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ప్రజలను అభిమానులను కార్యకర్తలను కోరిన సోడెం వెంకట్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. మరియు గ్రామ ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచ్ తాటి పోతురాజు కురుసం రాంబాబు మరియు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి సీతక్క ప్రజా దర్బార్

### -సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**టి మీడియా ఏప్రిల్ 21, ములుగు:** ప్రజల సమస్యలను గ్రామాలలోనే క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, నేరుగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు, మంగపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.మండలానికి విచ్చేసిన మంత్రి సీతక్క మొదట మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మల్లూరు, మంగపేట గ్రామాలలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ప్రజల సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.... గ్రామాలలోని సమస్యలను నేరుగా పరిష్కరించడానికి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు.మారుమూల ప్రాంతాలలో ఉండే గ్రామస్తులు కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో ఉంచుకొని స్వయంగా ఆ గ్రామాలలోనే ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యలపై గ్రామ అభివృద్ధిపై కూలంకషంగా చర్చించుకోవడానికి అణువుగా ఉండటానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రజలతో మమేకమై ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించడం వలన ప్రజలు



సమస్యల నుంచి ఉపశమనం కలగడమే కాక అనేక ప్రయోజనాలు చేకూరుతూ మెరుగైన అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ బి.బద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం

### -టిజిఎన్పీడీసీఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి

**టి మీడియా ఏప్రిల్ 21,కొత్తగూడెం:**తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలో సాగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**పర్యటనలోని ముఖ్యాంశాలు**

వినియోగదారులతో ముఖాముఖి: పర్యటనలో భాగంగా తొలుత ఇల్లందు మండలం, ఒడ్డుగూడెం గ్రామంలోని నూతన పౌల్ట్రీ ఫామ్ను సీఎండీ సందర్శించారు. అక్కడ నూతన విద్యుత్ కనెక్షన్ పొందిన లబ్ధిదారుడు వీరభద్రరావు తో మాట్లాడారు. విద్యుత్ కనెక్షన్ పొందే ప్రక్రియలో సిబ్బంది పనితీరు, పనులు జరిగిన విధానంపై ఆరా తీశారు. వినియోగదారుడు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సబ్ స్టేషన్ పరిశీలన: టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఆయన పర్యవేక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నాణ్యమైన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా స్టోర్స్ సందర్శన: పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపట్నంలో మొట్టమొదటిసారిగా నిర్మితమవుతున్న జిల్లా స్టోర్స్ ప్రాంగణాన్ని సీఎండీ సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు



చేశారు.అధికారులతో సమీక్ష ఈ పర్యటన సందర్భంగా జిల్లాలోని విద్యుత్ పరిస్థితిపై ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ +. మహేందర్, కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్ మరియు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన మల్లి బాబు యాదవ్, సర్పంచ్ రమాదేవి

### -పంచాయతీ భవననిర్మాణం పై వినతి పత్రం

**టీ మీడియా ,ఏప్రిల్ 21, కామేపల్లి:**కామేపల్లి మండలంలోని రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణ దశలోనే ఆగిపోయిందని, దీనిపై ఎండిఓ కార్యాలయం ఎదుటశనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టినప్పటికీ, అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ, ఎలాంటి స్పందన లేదని, అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై వ్యవహారాన్ని పక్కన పెడుతున్నారని మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దీనిపై సోమవారం గ్రీవెన్స్ లోకూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, సమస్య పరిష్కారం కాకున్నట్లయితే పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని, అధికారులపై చర్యలు తీసుకొని, గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని, లేకున్నట్లయితే కాంట్రాక్టర్ తీసుకున్న 3 లక్షల 75000 రూపాయలను తిరిగి చెల్లించాలని రుక్కి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి, కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు గ్రామ పంచాయతీ భవనం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన తర్వాత



వారు మాట్లాడుతూ నాటి పంచాయతీ సెక్రటరీ రాజేష్, పి ఆర్ ఏ ఈ వాసు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై భూదాన యజమానితో ఎలాంటి అగ్రిమెంటు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చక చక బేస్ మెంట్ లెవెల్ కట్టించి డబ్బులు ట్రెజరీ నుండి డ్రా చేయించడం జరిగిందని, భవనం పూర్తి చేయకుండా దానిని నిర్లక్ష్యంగా వదిలేసారని, ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని, ఈ విషయంలో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉన్నదేమోనని అనుమానంగా ఉందని ఎమ్మెల్యేకు విన్నవించగా వారు స్పందించి గ్రామపంచాయతీ భవనం నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటానని, త్వరలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. . చర్యలు తీసుకోకుండా ఉన్నట్లయితే తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గుగులోతు మంగ్యా, గుగులోతు కిషన్, ఉబ్బని నాగార్జున కురుసం రామ్మూర్తి, కురసం రవి చిన్నబోయిన వీరబాబు, లాకావత్ నరేష్ మేకల మల్లికార్జునరావు ముత్తబోయిన సత్యనారాయణ కానబోయిన బిక్షం, చల్ల రవి మరియు తదితరులు పాల్గొన్నారు.



## తాను చదివిన కళాశాలలోనే సర్పంచ్‌కు గౌరవం

### వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):** అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న తెలంగాణ మైనారిటీస్ నివాస పాఠశాల ,జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న "వేసవి క్రీడా శిబిరం"ను సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు. 99 కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనారిటీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు.తాను చదివిన కళాశాలలోనే ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.తన విద్యార్థి దశ జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.పాఠశాల అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులకు నిర్ణయించిన ఆహార పట్టిక ప్రకారం భోజన వసతులు కల్పించాలని సూచించారు.ఇటువంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, ప్రాంతీయ సమన్వయకర్త ఎం.జె. అరుణ కుమారి, విజిలెన్స్ అధికారి సీతారాములు, రవూఫ్, ప్రిన్సిపాల్ డి. సావిత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్తీయ శివాజీతో పాటు శారీరక విద్య ఉపాధ్యాయులు, కోచ్‌లు పాల్గొన్నారు. మొత్తం 139 మంది విద్యార్థులు ఉత్సాహంగా శిబిరంలో పాల్గొన్నారు.



## అంగన్వాడిలో పోషణ పక్వాడ నిర్వహణ

### పిల్లల ఆరోగ్యంపై అవగాహన, అక్షరాభ్యాసం కార్యక్రమం

**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి గ్రామ పంచాయతీ లోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు అందించే పోషకాహారం ప్రాధాన్యతపై, పాఠశాలలో ఇచ్చే విద్యపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి సరైన పోషణ ఎంతో ముఖ్యమని వివరించారు. అదేవిధంగా కొంతమంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, అంగన్వాడి ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు, స్థానికులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల చదువు..వెలుగు నీడలు



### -ఉపాధ్యాయుల బడిబాట

**టీ మీడియా ఏప్రిల్ 21 కామేపల్లి** :ప్రభుత్వ పాఠశాలలో చదువు పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతుందని కొమ్మినేపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ పి జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్మినేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు గ్రామంలో పి ఎం శ్రీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు హైస్కూల్లో ఇంగ్లీష్ మీడియం అందుబాటులో ఉందని విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, భోజనం, అల్పాహారం,దుస్తులు అందించడం జరుగుతుందని హెచ్‌ఎం వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు బి రవికుమార్, జి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, భవాని, అరుణ, విజయ కుమారి, రమాప్రభ, కవిత, ఉష, రంజాన్, మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి రేసులో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రధాన అనుచరుడు అజ్మీర వీరన్న

**అనేక సేవా కార్యక్రమాలు చేసిన**

**గిరిజన నేత వీరన్న**

**జర్నలిస్టు నుండి జనంలోకి పేరు**

**తెలియని వాళ్లు ఉండరు.**

**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):** మండల యువత అతని వైపే మొగ్గుచూపుతున్న వైనం.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో జడ్పిటిసి స్థానానికి ఈసారి పోటీ ఉన్నప్పటికీ, గెలుపు మాత్రం ఒకే పేరు చుట్టూ కేంద్రీకృతమవుతోంది. వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ అత్యంత సన్నిహితుడైన అజ్మీర వీరన్న అభ్యర్థిత్వం దాదాపు ఖాయమైందనే చర్చలు జోరందుకున్నాయి.గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు బలమైన పట్టు, ప్రజలతో సన్నిహిత సంబంధాలు, కార్యకర్తలలో విశ్వాసం ఈ మూడు అంశాలు వీరన్నకు భారీ బలంగా మారాయి. ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం దానితోపాటు ప్రతి గ్రామంలో అతనంటే ఒక అభిమానం సంపాదించుకున్న వ్యక్తి అని చెప్పుకోవచ్చు. రాములు నాయక్ ప్రజా ప్రతినిధిగా ఉన్న సమయంలో మండలంలోని అనేక సమస్యలకు స్పందించిన వ్యక్తి కూడా అతనిని చెప్పవచ్చు. మండలంలో సీనియర్ నాయకుల సూచన మేరకు అతను నడుచుకుంటూ తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నాడు. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ మద్దతు పూర్తిగా వీరన్నకు ఉండటం, మండలంలో ఉన్న ప్రజలు ఒక్కటిగా కదలడం గెలుపు అవకాశాలను మరింత బలపరుస్తోంది. ఇప్పటికే పలువురు నాయకులు, కార్యకర్తలు వీరన్నకు మద్దతుగా నిలుస్తుండగా, మండలంలో ఆయనకు ప్రత్యామ్నాయం కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇతర ఆశావహులు ఉన్నప్పటికీ,



ప్రజాభిమానంతో పాటు ప్రజల బలం కూడా వీరన్న వైపే ఉండటంతో ఈసారి జడ్పిటిసి పోరులో ఆయన విజయం ఖాయమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి



## మొక్కజొన్న కొనుగోలు ఆంక్షలు ఎత్తివేయాలి

**టీ మీడియా ఏప్రిల్ 21 కామేపల్లి:** మండలంలోని మొక్కజొన్న కల్లాలను తెలంగాణ రైతు సంఘం నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ, ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధనను తొలగించి, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు గడువును మే నెల చివరి వరకు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సకినాలు శీను, అంబటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ భరోసా హామీ ఎక్కడ?

### ఉపాధి హామీ పనుల్లో సమస్యల వెల్లువ

### వ్యకాస సర్వేలో బయటపడ్డ వాస్తవాలు

**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):** భూమిలేని పేదలకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ఆరోపించారు.సింగరేణి మండలంలోని ఉపాధి హామీ పనుల ప్రదేశాల్లో మంగళవారం వ్యకాస ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు.భూమిలేని వ్యవసాయ కూలీలకు భరోసా కల్పిస్తామని చెప్పినా,అమలు మాత్రం సగం దాటలేదని విమర్శించారు.కేంద్రం తీసుకువచ్చిన కొత్త విధానాల వల్ల ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని,కూలీలు పనికి దూరమవుతున్నారని తెలిపారు.ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గడం కూడా సమస్యలను మరింత పెంచుతోందన్నారు.ఎండల తీవ్రత మధ్య కూలీలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండుసార్లు ఫోటో తీసే విధానం కూలీలకు భారంగా మారిందని,దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,టెంట్లు,తాగునీరు,మెడికల్ సదుపాయాలు కల్పించాలని కోరారు.సర్వేలో బయటపడ్డ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యకాస మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వేసవి నీటి ఎద్దటి లేకుండా చర్యలు

### మంచినీటి బోర్ ను ప్రారంభించిన సర్పంచ్ హీరాలాల్

**టీ మీడియా,ఏప్రిల్21,సింగరేణి(కారేపల్లి):** వేసవి కాలం లో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కారేపల్లి మండలం, భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. మంచి నీటి కొరత తీర్చడానికి గాను భాగ్యనగర్ తండా 5వ వార్డ్ లో వేసిన మంచినీటి బోర్ నుండి మంచినీటి సరఫరా కార్యక్రమం ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు నీటిని పొదుపుగా వాడుకోవాలని, త్రాగునీటిని వృధా చేయవద్దని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యురాలు జర్పలా సంధ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు భీముడు నాయక్, సందీప్, సోమ్లా, గిరిప్రసాద్, ఝూంకిలాల్,వాంకుడోత్ గాంధీ, పంచాయతీ సిబ్బంది హేంచంద్, రాందాస్ రమేష్, రాధా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీని కాపాడుదాం

### కామేపల్లి ఎంపీడీవోకు వినతిపత్రం

**టీ మీడియా ఏప్రిల్ 21 కామేపల్లి:** ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, రెండు పూటల ఫోటోల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని, రోజువారీ కనీస వేతనం ?600 ఇవ్వాలని ఆయన కోరారు. పాత పద్ధతిలోనే మేట్ల విధానం కొనసాగించాలని, వి బి జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, సభ్యులు ఎస్కే హుస్సేన్, ఏపూరి అచ్చయ్య, లింగమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నిర్వాసితులకు పునరావాస కాలనీల్లోనే

**-ఆదివాసి గిరిజన సంఘం నాయకులు**

**టీ.మీడియా,ఏప్రిల్21,చింతూరు:**పోలవరం ప్రాజెక్టు లో ముంపుకు గురయ్యే నిర్వాసిత ప్రజలు వారికి నిర్మించిన పునరావాస కాలనీలలో కొన్ని కుటుంబాలు తరలివెళ్లి నివసిస్తున్నాయని, వారికి ఆ కాలనీలలోనే ఈకేవైసీ చేయించి రేషన్ బియ్యం ఇప్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మంగళవారం నాడు చింతూరు ఐటిడిఏ "ఐటీడీఏ పిఓ" ను కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఆర్ పురం మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీలోని కల్తునూరు గ్రామ నిర్వాసితులకు ఎటపాక మండలం కన్నాయిగూడెం లో పునరావాస కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా రోడ్లు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉన్నదని వరదల్లో ఇబ్బందులు పడలేక సుమారు 50 కుటుంబాల నిర్వాసితులు కన్నాయిగూడెం పునరావాస కాలనీకి వెళ్లి సంవత్సరం నుంచి నివసిస్తున్నారని వారు తెలిపారు. వారు రేషన్ బియ్యం తీసుకోవాలంటే నెలలో ఒకసారి ఈ కేవైసీ కోసం మరోసారి రేషన్ బియ్యం కోసం వచ్చి వెళ్ళడానికి సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉన్నదని, వారు బియ్యం తీసుకోవడానికి ఒక్కొక్కరు 300 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని పిఓ కు తెలిపారు. ఈ సమస్య లేకుండా పునరావాస కాలనీలలోనే ఈ కేవైసీ చేయించి రేషన్ బియ్యం ఇప్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు "ఐటీడీఏ పి.ఓ" ను కోరారు. స్పందించిన "పి.ఓ" తక్షణమే ప్రత్యేక అధికారులను పునరావాస కాలనీలో నియమించి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కలిసిన వారిలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సీసం సురేష్ నాయకులు సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు రైతులకు ఉరితాడు.

**తహసీల్దార్‌కు వినతిపత్రం**

**టీ మీడియా ,ఏప్రిల్ 21 ,కొణిజర్ల** :మొక్కజొన్న పండించిన రైతును అడ్డగోలు నిబంధనలతో ప్రభుత్వం వేధిస్తోందని, ఆంక్షలు ఎత్తివేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు  ధర్నా నిర్వహించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో రైతులు పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లపై విధించిన ఎకరానికి 26 క్వింటాళ్ల పరిమితి అశాస్త్రీయంగా ఉందని రైతులు మండిపడ్డారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులు ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తుంటే, కేవలం 26 క్వింటాళ్లే కొంటామనడం రైతులను దళారుల పాలు చేయడమేనని ధ్వజమెత్తారు. మిగిలిన పంటను తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సి వస్తోందని, ఇది రైతుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలి.తేమ శాతం పేరుతో కోత విధించకుండా మద్దతు ధర కల్పించాలి.

**కొనుగోలు కేంద్రాలు ఎక్కడ..?**

దూర ప్రాంతాలకు పంటను తరలించలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్రామంలోనూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.ధర్నా అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బొంతు బాంబాబు,తాళ్ళపల్లి కృష్ణ,చెరుకుపల్లి కుటుంబ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గోదాం నిర్మాణం అటకెక్కిందా?

అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గోదాం నిర్మాణానికి సంబంధించి గ్రామ సభలో ప్రజల అభిప్రాయాలను తీసుకోకపోవడం, ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే పీసా చట్టాలను పక్కనపెట్టడం వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఇదే సమయంలో నిర్మాణం పేరుతో అక్రమంగా మట్టి రవాణా జరిపి లక్షల రూపాయలు దండుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ గోదాం నిర్మాణం పూర్తయితే కనీసం కొంత మందికి అయినా ఉపాధి లభిస్తుందని ఆశించిన గ్రామస్థులు ప్రస్తుతం నిరాశలో మునిగిపోయారు.నిర్మాణానికి సరైన స్థల ఎంపిక, అవసరాల అంచనా వంటి ప్రాథమిక అంశాలను విస్మరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే తరహాలో గతంలో అప్పాయియా గూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన గోదాం కూడా వివాదాల పాలై ఇప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాకపోవడం గమనార్హం. రహదారి నష్టపరిహారం సమస్యలు పరిష్కారం కానందున స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం గంగాదేవి గుట్టలో కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుండటంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా దళారుల జోక్యం లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా గోదాం నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మైనారిటీ గురుకులంలో ప్రతిభా ఉత్సవం.

**- వేసవి క్రీడా శిబిరానికి శ్రీకారం.**

**టీ మీడియా, ఏప్రిల్ 21, కొణిజర్ల:**స్థానిక అమ్మపాలెం పరిధిలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో మంగళవారం  టీజీఎంఆర్ఈఐఎస్ సొసైటీ ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలో ప్రతిభా ఉత్సవం,వేసవి క్రీడా శిబిరం ప్రారంభించారు.ప్రతిభా ఉత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి ఎండి. ముజాహిద్దీన్ హాజరయ్యారు. ఆయన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయి.అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా క్రీడాకారులకు ప్రత్యేక అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు.రీజినల్ కోఆర్డినేటర్ ఎం.జి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు ప్రతి విద్యార్థి జీవితంలో అంతర్భాగం కావాలని, అవి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు ఎండి. రావు, కె. సీతారాములు, పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.